BHARATH SAMACHAR DIGITAL

14, అక్టోబర్ 2025, మంగళవారం భారత్ సమాచార్

మేడారం ఆలయ అభివృద్ధికి రూ.251 కోట్లు



భారత్ సమాచార్.నెట్, హైదరాబాద్: గిరిజన ఆరాధ్య దైవాలైన సమ్మక్క సారలమ్మ ఆలయాభివృద్ధికి ప్రభుత్వం రూ.251 కోట్లు ఖర్చు చేయనుందని, ఈ నిధులతో శాశ్వత ప్రాతిపదికన అభివృద్ధి పనులు చేపడతామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు.

సోమవారం ఆయన పంచాయితీరాజ్ శాఖ మంత్రి సీతక్కతో కలిసి ములుగు జిల్లా మేడారంలో ఆలయ పనులను పర్యవేక్షించి, అధికారులతో సమీక్షించారు.

ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి మంజూరు చేసిన రూ.101 కోట్లలో రూ.71 కోట్ల పనులకు ఇప్పటికే టెండర్లు పిలిచినట్లు తెలిపారు. గతంలో మంజూరైన రూ.150 కోట్లతో కలిపి ఆలయ ప్రాంగణంలో రోడ్లు, ఇతర మౌలిక వసతులు కల్పిస్తామన్నారు. ఈ పనులను 50 రోజుల్లో పూర్తి చేయాలని కలెక్టర్, ఎస్పీలను ఆదేశించారు. కాంట్రాక్ట్ పనులపై వచ్చిన ఆరోపణలు నిరాధారమని మంత్రి పొంగులేటి తోసిపుచ్చారు.

మరిన్ని కథనాలు

> రూ. 11 లక్షల విలువైన గంజాయి స్వాధీనం

© 2025 Bharath Samachar